
# జీవనగమనం

యస్. వివేకానంద



పేపర్‌బాయ్ వుద్యోగం చేయటమంటే ఆషామాషీ కాదు. ఐ.ఎ.ఎస్ పాసై కలక్టరవటం తేలికేమోగానీ పేపర్ బాయ్ వుద్యోగమంటే ఎంతటి శ్రమతో కూడుకున్నదో ఆ యధార్థం నారాయణకు మాత్రమే తెల్సు.

వర్షాకాలమైతే చినుకుల్లో తడుస్తూ, చలికాలమైతే స్వెట్టర్ వేసుకుని మఫ్లర్ తలకు కట్టుకునే తెల్లవారుఝామున అయిదింటినుంచే ఇల్లిల్లూ తిరిగి ఎవరిక్కావలసిన న్యూస్ పేపర్ వాళ్ల వాకిళ్ళలోపడేట్టు విసరటమంటే మాటలు కాదు. ఎంతోనేర్పు కావాలి. అంతకుమించి ప్రాక్టీసుండాలి!

వాకిట్లో వేసిన పేపరు గాలికొట్టుకుపోయినా తోవన పోయేవాడు ఎత్తుకుపోయినా ఏజెంట్‌కి పేపర్ రాలేదంటూ రిపోర్ట్ చేస్తారు. సదరు ఏజెంట్‌గారు పేపరు ఖరీదు తనకిచ్చే జీతంలో కట్ చేస్తాడు.

ఆరోగ్యం బాగోని కారణంగా డ్యూటీకి రాకపోతే లాస్ఆఫ్‌పే. పేపర్ బాయ్‌కి ఏమైనా లీవులుంటాయి కనుకనా? బాండెడ్‌లేబర్ లాంటి బ్రతుకే.

అపార్ట్‌మెంట్స్‌లో వారికి న్యూస్ పేపర్ ఇవ్వాలంటే పేపర్ని రౌండ్‌గా చుట్ట చుట్టాలి. అది చిరిగిపోకుండా అర్జునుడు బాణం సంధించినట్టుగా పేపర్ రోల్‌ని ఒడుపుగా నేర్పుతో పైన వారింట్లో పడేట్లు విసరాలి. ఎన్నో అంతస్తయితే ఎంతస్పీడుగా విసరాలో గ్రౌండ్ ఫ్లోర్ వారి పేపరైతే పోర్టికో మీద పడకుండా సరిగ్గా సింహద్వారం ముందు పడేట్టు ఎలా వెయ్యాలో అన్నిటి గురించి తెల్సుకోవటమంటే అల్లాటప్పా కాదు.

పి.జి. చేసినవాళ్ళు డిగ్రీ చదివిన వాళ్లు ఈ రోజుల్లో ఆడపిల్లలు సైతం నిరుద్యోగ సమస్యని అధిగమించటానికి పేపర్ బోయిస్ / గరల్స్‌గా సిగ్గూ బిడియం లేకుండా ముందుకొచ్చేస్తున్నారు.

అనేకమందికి ఇది పార్ట్ టైం జాబైంది.

ఏజెంటు తెలివిమీద పేపర్ బోయ్స్‌నిసెక్యూరిటీ డిపాజిట్ కూడా కట్టమంటున్నారు.

నారాయణ అనాథేం కాదు. కన్నవారు, తోడబుట్టినవారువున్నారు. చదువు అబ్బక యింట్లోంచి పారిపోయి సిటీకొచ్చాడు. తనకు చేతనైనపని దొరక్కపోతుందా? తన ఒక్కపొట్టా గడవకపోతుందాని చేతిలో పైసా లేకుండా కట్టుబట్టలతో రైలెక్కేడు.

మొదటిరోజు వీధులన్నీ సర్వే చేశాడు. పని దొరక్కపోగా కడుపులో ఆకలి వేధింపుకి తట్టుకోలేకపోయాడు.

తాను చదివింది టెన్త్‌క్లాసు. అలాంటి తనకు ఏం వుద్యోగం వస్తుందో ఎలాంటి వుద్యోగం కావాలో కూడా తెలీని పరిస్థితి.

మొదటి రోజు రాత్రి కాళ్ళుపొట్టలోకి ముడుచుకుని పేవ్‌వెంట్ మీద ఖాళీ కడుపుతో పడుకున్నాడు. అర్ధరాత్రి దాటేక పోలీసోడొచ్చి లాఠీతో కొట్టి లేపి యక్ష ప్రశ్నలేశాడు.

జేబుకొట్టేవాడని స్టేషన్‌కి నడవమన్నాడు. కాళ్ళావేళ్ళాపడితే ఎలాగోవదిలేశాడు.

అంత చీకట్లో కళ్ళు నులుపుకుంటూ బస్‌స్టాండు వేపునడిచాడు నారాయణ. అక్కడ బెంచీ మీద వాలిపోయాడు.

తెల్లారింది. ఆకలిజోరు మనిషిని కలచివేస్తోంది. ఒకరిద్దరు లగేజి ఆటోలో పెట్టగా ఓ పది రూపాయలు సంపాదించాడు.

ఇంతలో లైసెన్స్ పోర్టర్ గమనించి పరుగు పరుగున వచ్చి నారాయణ కాలర్ పట్టుకుని ఆ చెంప ఈ చెంప వాయించాడు. బస్టాండ్‌లోంచి బైటికెళ్ళమని నిర్దాక్షిణ్యంగా తోసేశాడు.

ఏడుపొచ్చింది నారాయణకి జేబులో పది రూపాయలున్న సంగతి గుర్తుకొచ్చి ఎదురుగా వున్న టీ దుకాణం వద్దకి వెళ్ళి ఓ బన్ రోటి చాయ్ ఆర్డరిచ్చాడు. ఆ రెంటితో కొంతవరకు ఆకలి తీరింది.

ఇల్లు గుర్తు కొచ్చింది. ఇంట్లో వుంటే వీళ్ళు అలిసి పోకుండా వేళపట్టున రెండుపూటలా అన్నం పెట్టేది అమ్మ.

కానీ ఆ అమ్మని కాదనుకుని వచ్చాడతను.

ఊహ తెలిసిన నాటి నుండి ఆ అమ్మనచ్చలేదు నారాయణకి. నాన్నేమో గుడ్డోడు. ఏపనీ చేయచేతగానోడు. అడుక్కోవటం ఒక్కటే తెల్సు నాన్నకి. తెచ్చిన చిల్లర డబ్బులు అమ్మ చేతిలో పోసేవాడు. అంతకుమించి మరో విద్య చేతకాదు తండ్రికి.

తల్లి రెండు మూడు ఇళ్లల్లో పాచిపని చేస్తూ సంపాదిస్తుంది. తాను పని చేస్తున్న ఇళ్ళల్లో వాళ్ళు పెట్టిన చద్దిపదార్థాలు తెచ్చి మొగుడికి, పిల్లలకి పెట్టి మిగిలితే తాను నోట్లో వేసుకునేది. పెట్టిందే పంచభక్ష్య పరమాన్నంలా ఆబగా తినేవాళ్ళు మొగుడు, నారాయణ, మిగతా వాళ్ళూ.

నారాయణ తల్లి రూపసి అప్పుడప్పుడు మంచి చీరెలు కట్టేది. డబ్బులు కూడా వుండేవి లక్ష్మి దగ్గర. ఆ డబ్బులే కాస్తకాస్త కూడబెట్టి నారాయణని చదివించేది. పండగొస్తే కొత్త బట్టలు కుట్టించేది.

తన తల్లి మంచిది కాదని పాచిపని చేస్తున్న ఇంట్లో ప్లీడరు గారికి అమ్మతో సంబంధం వుందని ఆ కారణంగా తిండికి డబ్బుకీ సాయపడుతున్నాడనీ నిజం నారాయణకి తెల్సింది.

తల్లి చేస్తున్న పాడుపని అవమానంగా భావించాడు. ఓ రోజు తల్లిని నిలదీశాడు. నిజం వప్పుకోకపోగా నారాయణ చెంపలు వాయించింది తల్లి.

అమ్మంటే పవిత్రమైనదని నారాయణ అభిప్రాయం. అమ్మ అలాంటి తప్పుడు పనులు చెయ్యకూడదని నారాయణ వుద్దేశ్యం. అమ్మ నడత నచ్చలేదు. అమ్మ చేస్తున్నపని నచ్చలేదు.

అందుకే ఇల్లు వదిలి సిటీకొచ్చాడు. చదువు అక్కర్లేదనుకున్నాడు.

రోజు గడవటమెట్లాగా అనుకుని దిగులు పడుతున్న తరుణంలో సిటీలో ఎన్నికలు రావటం వల్ల నారాయణకి కొద్దిపాటి ఉపాధి దొరికినట్టయింది.

వాల్‌పోస్టర్లు అతికించటం, జెండా తోరణాలు వేలాడదీయటం, మైకులో జేజేలు, జిందాబాద్‌లు చెప్పటం, ఇంకా పెద్దవాళ్ళు చెప్పిన ప్రతిపనీ చేయటం చీకటి పడగానే ఓ యాభై రూపాయలు చేతిలో పడటం నారాయణలో తృప్తిని మిగిల్చింది.

నారాయణ ఆకలి అవసరం తీరుతున్నయ్. చీకటి పడేసరికి ఏ పార్కులోనో కాకపోతే ఏ యింటి ముందున్న అరుగు మీదో పడుకోవటం అలవాటైంది.

ఆ తర్వాత ఎన్నికల కార్యాలయంలోనే తన లాంటివాళ్లు పడుకోవటం గమనించి తనూ మకాం పేవ్‌మెంట్ మీది నుంచి ఎన్నికల ఆఫీసులోకి మార్చాడు.

సంపాదించే డబ్బుతో సబ్బు రుద్ది రెండు పూటలా స్నానం చెయ్యటం, తలకు నూనె రాసుకోవటం, మనిషి శుభ్రంగా వుండటం వంటి మంచి పనులు అలవాటు చేసుకున్నాడు.

పొట్ట నింపుకోవటం కష్టపడటంతో పాటు చదువు మీదిక్కూడా నారాయణ దృష్టిపడటంతో పాటు చదువు మీది కూడా నారాయణ దృష్టి మళ్ళింది. అయితే తాను చేసేపనికి చదువుకోవాలనే ఆలోచనకి పొంతన కుదరటం లేదు.

ఎన్నికలు ముగిసే దాకా ఓపిక పట్టాడు. కాస్తో కూస్తో డబ్బూ దాచుకోగలిగేడు.

తర్వాత బ్రతుకు గడిచేదెట్లా? మళ్ళీ కాళ్ళకి బుద్ధి చెప్పాడు. ఎక్కేగడప దిగేగడప.

ఓనరు కాళ్ళా వేళ్ళాపడి ఓ పెద్ద పుస్తకాల షాపులో సేల్స్‌బోయ్‌గా పనికి కుదిరేడు. నెలకు అయిదు వందలు జీతం.యజమాని వయసులో పెద్దవాడు, అనుభవంలో తలపండినవాడూ కావటంతో నారాయణ పరిస్థితి గమనించి జాలిపడి అతనికి తనింట్లోనే వుండేందుకు చోటిచ్చాడు.

బుక్‌షాప్ ఓనర్ మంచితనానికి మనసులోనే ధన్యవాదాలు అర్పించాడు నారాయణ.

అటు బుక్ షాపులో డ్యూటీ, అప్పుడప్పుడు ఇంట్లో పన్లు చేయటం మూలాన ఇంట్లో మనిషే అయి వారి ఆదరాభిమానాలు పొందగలిగేడు.

నారాయణకి చదువుకోవాలనే కోరిక తీరే అవ

**ఊహ తెలిసిన నాటి నుండి ఆ అమ్మనచ్చలేదు నారాయణకి. నాన్నేమో గుడ్డోడు. ఏపనీ చేయచేతగానోడు. అడుక్కోవటం ఒక్కటే తెల్సు నాన్నకి. తెచ్చిన చిల్లర డబ్బులు అమ్మ చేతిలో పోసేవాడు. అంతకుమించి మరో విద్య చేతకాదు తండ్రికి. తల్లి రెండు మూడు ఇళ్ళల్లో పాచి పని చేస్తూసంపాదిస్తుంది. తాను పని చేస్తున్న ఇళ్ళల్లో వాళ్ళు పెట్టిన చద్దిపదార్థాలు తెచ్చి మొగుడికి, పిల్లలకి పెట్టి మిగిలితే తాను నోట్లో వేసుకునేది. పెట్టిందే పంచభక్ష్య పరమాన్నంలా ఆబగా తినేవాళ్ళు మొగుడు, నారాయణ, మిగతా వాళ్ళూ.**

కాశం దగ్గరైంది. కావలసిన పుస్తకాలు కొనాల్సిన అవసరం లేకుండా పనిలేని వేళ్ళల్లో చదువు మీద మనసు లగ్నం చేశాడు.

నారాయణ బుద్ధిమంతనం చూసి షాపు ఓనరు ముచ్చటపడ్డాడు.

జీవనపోరాటంలో ఆశయసిద్ధికోసం అహర్నిశలు శ్రమిస్తున్నాడు నారాయణ.

తల్లి మాట ఎలావున్నా అప్పుడప్పుడు తనకు జన్మనిచ్చిన గుడ్డి తండ్రి గుర్తుకొచ్చేవాడు. తండ్రి ఎలా వున్నాడో ఏం చేస్తున్నాడో, తల్లి తన తండ్రిని సరిగ్గా చూస్తోందో లేదో కళ్ళు చెమ్మగిల్లేవి. బాధని దిగమించుకునేవాడు.

రోజులు గిరగిరా తిరిగినయ్.

నారాయణ కష్టం ఫలించింది. ప్రైవేటుగా చదివి డిగ్రీ సంపాదించుకోగలిగేడు.

కానీ తనలో ఆ ఆనందం ఎన్నో రోజులు నిలవలేదు.

తనను దగ్గరకు తీసి ఉద్యోగమిచ్చి, జీతమిచ్చి వుండేందుకు ఇంట్లో స్థానం కల్పించిన బుక్‌షాపు ఓనరు హార్ట్ ఎటేక్‌తో ఆకస్మికంగా చనిపోవటంతో నారాయణ బతుకు మళ్ళీ వీధినపడ్డది.

ఒంటరిగా రోడ్డు మీది కొచ్చాడు. ఇప్పుడు తానేం చేయాలి? తగిన ఉద్యోగం కోసం వేట ఆరంభించాడు.

తన అదృష్టం బావుండి ఓ పెద్ద ఇరానీ హోటల్లో క్యాషియర్ వుద్యోగం దొరికింది. రెండు పూటలా తిండిపెట్టి నెలకి వెయ్యిరూపాయల జీతానికి కుదిరేడు.

నిత్యం తాగుబోతువాళ్ళు, రౌడీలు అక్కడికి

**"చూశావా ఇందులో వున్నవి దొంగనోట్లు ఎన్నాళ్ళు బట్టి ఈ వ్యాపారం సాగిస్తున్నావ్ సిటీలో'' లాఠీ బూటుతో ఓ దెబ్బకొట్టేడు.**

**"సార్ నేను గ్రాడ్యుయేట్ని. గౌరవంగా స్వంత ఆటో నడుపుకుని జీవిస్తున్నవాడిని. ఈ సూట్కేసు గురించి నాకేం తెలియదు. ఇది ఆటోలోంచి దూకి పారిపోయిన వ్యక్తిదైవుండాలి''.**

**"నోర్ముయ్యరా స్కౌండ్రల్. చదువుకున్న నీ బోటివాళ్ళు చేసే వ్యాపారం ఇదేరా. నాకు తెలిదా? ఎంతమంది నీ వంటి లోఫర్గాళ్ళని చూడ్లేదు'' అంటూ మరోటి లాఠీతో అంటించాడు.**

రావటం, కొట్లాటలు, పోలీసులు రావటం గొడవలు గందరగోళం ఇవన్నీ చూస్తూ అక్కడ వుద్యోగం చేయటానికి మనస్కరించని నారాయణ బైటి కొచ్చేశాడు.

నోటి మంచితనంతో చదువుకున్నవాడనే గౌరవంతో ఓ పెద్దమనిషి ఆటో అద్దెకి ఇప్పించే ఏర్పాటు చేశాడు.

సిటీలో ఆటో డ్రైవ్ చెయ్యటమంటే పెద్ద సర్కస్ ఫీట్లా అన్పించింది. ఎప్పుడేం జరుగుతుందో అర్థంకాని పరిస్థితి. పైగా ట్రాఫిక్ పోలీసుల కేసులు, అది చాలదనట్టు కన్పించిన కానిస్టేబులల్లా లంచం కోసం చేయి చాచటం.

ఆటో నడపటం వల్ల ఆదాయం బాగానే వుంది. కాకపోతే ఇబ్బందల్లా దారీతెన్నూ లేని ట్రాఫిక్తో, పోలీసోళ్ళ దౌర్జన్యాలతోనే.

చాదర్ఘాట్ బ్రిడ్జి కిందున్న బడుగు బలహీన వర్గాలవారి గుడిసెలపక్కగా వున్న ఓ రేకుల షెడ్లో కాపురం పెట్టాడు. నారాయణ. కేవలం రాత్రిళ్ళు తల దాచుకునేటందుకు ఆ గదికి నెలకి నాలు గొందలు అద్దె.

చదివిన చదువుకి, చేస్తున్న పనికి పొంతన లేకుండా పోయినందుకు నారాయణ మనసు కలత చెందేది. అంతలోనే సంభాళించుకునేవాడు. తాను ఎంతకష్టపడి సంపాదించినా కేవలం డిగ్రీ చదివిన తనకు ఏం వుద్యోగం వస్తుంది? అథవా వచ్చినా నాలుగువేల కంటే జీతం రాదు. ఆ కాస్త జీతంకోసం పై అధికారులకు నమస్కారాలు మస్కాలు కొడుతూ ఏడుస్తూ నవ్వుతూ అసంతృప్తితో బ్రతకాల్సివస్తుంది.

ఇప్పుడో తాను సర్వస్వతంత్రుడు. ఓపిక వుంటే ఆటో తోల్తాడు లేదనుకుంటే రూమ్కెళ్ళి పడుకుని విశ్రమిస్తాడు. రోజుకి రెండుమూడు వందల ఆదాయం కళ్ళ చూడగలుగుతున్నాడు నారాయణ.

పోలీసోళ్ళకి లోకువ ఎవరయ్యా అంటే అది ఆటోవాళ్ళే. బడ్కేదేనా సాంప్రదాయానికి శాశ్వతంగా బై చెప్పేడు. మీటర్ ప్రకారం ఛార్జీ నిజాయితీగా వసూలు చేస్తాడు. అది చాలు తనకు. ఓ ముష్టి వాడిలాగ అదనపు బక్షీస్ కోసం చెయ్యి చాచటం బొత్తిగా ఇష్టంలేదు.

తన నిజాయితీకి మెచ్చి ఓ పెద్దమనిషి నారాయణకి బేంకు లోను ఇప్పించాడు. లోను పుచ్చుకున్న డబ్బుతో స్వంత ఆటో కొన్నాడు.

కొత్త ఆటోకి పసుపుకుంకుమ పూసి టైర్లకింద నిమ్మకాయలు పెట్టి తనకు తానే ప్రారంభోత్సవం చేశాడు. తిన్నగా గుడికెళ్ళి పూజారి చేత ఆటోకి పూజ చేయించాడు.

ఒక ఆటోకి తాను ఓనరు అనుకోగానే రాష్ట్రానికే ముఖ్యమంత్రి అయినంత గొప్పగా ఫీలైనాడు.

పూజా కార్యక్రమం ముగిసేక నేరుగా తనకు లోను ఇప్పించిన పెద్దమనిషి ఇంటికెళ్ళి కృతజ్ఞతగా ఆయనకు పాదాభివందనం చేశాడు. ఆయన గారి ఆశీస్సులు పొంది తృప్తి పడ్డాడు నారాయణ. ఆ తర్వాత లోను ఇచ్చిన బ్యాంకు కెళ్ళి మేనేజరు గార్కి నమస్కరించాడు. తాను కొన్న కొత్త ఆటో చూపించాడు. బ్యాంకు మేనేజరు నారాయణ భుజం తట్టాడు. కంటిలో నీరు సుళ్ళు తిరిగేయి నారాయణకి.

స్వయం ఉపాధి పథకం కింద అటు ప్రభుత్వం ఇటు బ్యాంకు తనను ఆదుకుంది. జీవనోపాధి కల్పించింది. జీవన గమనంలో ఎన్ని మలుపులు? తానొకప్పుడు ఆఫ్టాల్ కోన్కిస్కాగాడు. ఇల్లు వదిలి వచ్చి ఖాళీ చేతులతో సిటీలో నాలుగు రోడ్ల కూడలిలో నిలబడ్డాడు. కష్టపడ్డాడు. అవమానాలపాలయ్యాడు. పస్తులున్నాడు.

ఇన్నేళ్ళు తన కష్టానికి ఫలితం ఈనాటికి లభించింది. హే భగవాన్ యువార్ రియల్లీ గ్రేట్.

ఆటోవాళ్ళ అలవాట్లకి, పెడధోరణులకు నారాయణ దూరంగా వుంటూనే వచ్చాడు. ఓ మంచి మనిషిగా జీవించాలనేది అతని జీవితాశయం.

వీలు చూచుకుని తన వూరి కెళ్ళాడు. తండ్రిని చూడాలి, అమ్మ ఎలా వుందో తెల్సుకోవాలి. అమ్మ ఎంత చెడ్డమనిషి అయినా, తండ్రిని వంచిస్తూ తప్పుడు దోవలో నడిచినా అమ్మ అమ్మే. అమ్మని, నాన్ననీ సిటీకి తెచ్చి తనతో వుంచుకుని వాళ్ళకి ఆసరాగా నిలబడాలి. వారిని ఆదుకోవాలి.

"ఏంటోయ్ ఏదో ఆలోచిస్తూ పరాకుగా ఆటో తోల్తున్నావ్? ఇట్లా అయితే నా పని లేటైపోతుంది. త్వరగా పోనీ'' ఆటోలో కూర్చున్న పేసింజరు తొందర చేశాడు.

"సార్ ఇంతకంటే స్పీడు పోతే యాక్సిడెంట్ అవుతుంది సార్''. తలవెనక్కు తిప్పి మాట్లాడేడు నారాయణ.

"నీ ఆటో ఎక్కేను చూడు అది నే చేసిన తప్పు. సర్లే మాటకి మాట జవాబు చెప్పకుండా స్పీడుగా పోనీ'' ప్రయాణీకుడిలో ఏదో ఆందోళన, కంగారు చోటుచేసుకోవటం గమనించిన నారాయణకి పరిస్థితి బోధపడ్లేదు.

నారాయణ ఆటో వెనగ్గా పోలీసు వేను సైరన్ మోగించుకుంటూ ఫాలో కావటం ఆటోలో వున్న వ్యక్తిని మరింత కంగారు పెట్టింది. ఇంతలో క్రాస్ రోడ్డులో రెడ్సిగ్నల్ పడ్డది.

పోలీసు వేన్లోంచి ఇన్స్పెక్టర్ దిగొచ్చి నారాయణను సమీపించి 'ఏడిరా నీ ఆటోలో పాసింజరేడి?' గుడ్లురిమి గదమాయించాడు.

తల వెనక్కి తిప్పి చూస్తే పాసింజర్ మిస్సింగ్. నిర్ఘాంతపోయాడు నారాయణ.

"పదరా పద స్టేషన్కి పోనీ ఆటోని'' యస్సై ఆటో ఎక్కేడు. కూర్చున్న పక్కనే ఓ సూట్ కేసు కన్పించింది.

ముందు ఆటో, వెనకగా పోలీస్ వేన్ పోలీస్టేషన్ ముందు ఆగాయి.

'రారానాకొడకా' యస్సై నారాయణని పోలీస్ స్టేషన్లోకి ఆహ్వానం పలికేడు.

ముందు యస్సై, వెనక ఆటో నారాయణ, అతని వెనగ్గా పోలీసు కానిస్టేబులు లోపలికి నడిచారు.

చేతిలో సూట్కేసు యస్సై టేబులు మీద వుంచాడు. యస్సై తన ఛైర్లో కూర్చున్నాడు.

"నీ ఆటోలో వున్న వాడెవ్రా?'' హూంకరించాడు యస్సై.

"ఎవరో పాసింజర్ సార్. కోఠీలో ఎక్కేడు నాంపల్లి పోనీమన్నాడు. అంతేసార్'' వినయంగా చెప్పేడు నారాయణ.

"నోర్ము య్యరా రాస్కెల్'' అంటూ సూట్కేసు ఓపెన్ చేశాడు.

"చూశావా ఇందులో వున్నవి దొంగనోట్లు ఎన్నాళ్ళు బట్టి ఈ వ్యాపారం సాగిస్తున్నావ్ సిటీలో'' లాఠీ బూటుతో ఓ దెబ్బకొట్టేడు.

"సార్ నేను గ్రాడ్యుయేట్ని. గౌరవంగా స్వంత ఆటో నడుపుకుని జీవిస్తున్నవాడిని. ఈ సూట్కేసు గురించి నాకేం తెలియదు. ఇది ఆటోలోంచి దూకి పారిపోయిన వ్యక్తిదైవుండాలి''.

"నోర్ముయ్యరా స్కౌండ్రల్. చదువుకున్న నీ బోటివాళ్ళు చేసే వ్యాపారం ఇదేరా. నాకు తెలిదా? ఎంతమంది నీ వంటి లోఫర్గాళ్ళని చూడ్లేదు'' అంటూ మరోటి లాఠీతో అంటించాడు.

నారాయణ చెప్పిన మాటలకి విలువ ఇవ్వని యస్సై అతడ్ని సెల్లోకి నెట్టాడు. నిజం చెప్పించాలనే క్రమంలో నారాయణని హింసించటం ప్రారంభించారు.

లాఠీ దెబ్బలకి తాళలేక సొమ్మసిల్లి పోయాడు నారాయణ. ఇంకా లాఠీలు నాట్యం చేస్తూనే వున్నాయ్.

కొంత సేపయ్యాక నారాయణలో ఎలాంటి చలనమూ అవుపించలేదు.

తెల్లారింది.

"ఆటో డ్రైవర్ నారాయణ లాకప్డెత్'', "చిత్రహింసలుపాలు చేసిన పోలీసులు'' అనే వార్త అన్ని దినపత్రికల్లోనూ హెడ్లైన్స్లో వచ్చేసింది. ★